# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 07 (భారత శక్తి): ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆటో నగర్ ఇసుక లారీ పార్కింగ్ వద్ద జరిగిన కొత్తపేట బిల్డింగ్ మెటీరియల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, లారీ పార్కింగ్ వద్ద మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగే ఉదయం పూట ట్రాఫిక్ పోలీసులు చాలాన్ల పేరుతో ఫోటోలు తీయడం, జరిమానాలు వేయడం, అలాగే దుమ్ము, దూళి విపరీతంగా రావడం వలన చాలా ఇబ్బంది పడుతున్నామని అన్నారు.అలాగే విపరీతంగా దోమలు కూడా ఉన్నాయని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయించి చలాన్లు విధించకుండా చూస్తామని తెలిపారు. అలాగే మూత్రశాలల నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.రోడ్డు మీద దుమ్ము, దూళి నివారణకు రోడ్లపై ట్యాంకర్ ద్వారా నీళ్లు కొట్టించే విధంగా చేస్తామన్నారు.అలాగే



పక్కన ఉన్న చెరువులో దోమలు వ్యాపించకుండా మందులు చల్లడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి,అధ్యక్షులు నర్రి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కుండే సత్తయ్య, కోశాధికారి నర్రి అంజయ్య, ఉపాధ్యక్షులు లింగం, సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు యాదయ్య,మల్లేష్ సహాయ కార్యదర్శులు నర్సింహా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసిన
# ప్రభాత్ నగర్ కమిటీ సభ్యులు

ఎల్బీనగర్, జనవరి 07 (భారత శక్తి): చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ నూతన అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధిలో అన్ని విధాలా తోడు ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట మహేష్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి, గట్టుశ్రీను, రమణారెడ్డి, సుధాకర్, కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలరాజు, నాగేందర్, భాస్కరాచారి, కార్యదర్శి రాజేష్,జాయింట్ కార్యదర్శి రమణారెడ్డి, వెంకటేష్, ఆర్గనిజింగ్ సెక్రటరీ బ్రహ్మచారి, వెంకటేష్ కోశాధికారి రాజగోపాల్, అదనపు కోశాధికారి అనురాధ తదితరులు పాల్గొన్నారు.



ఆర్కేపురం, సరూర్ నగర్, కొత్తపేట, చిత్రా లేఅవుట్, అల్కాపురి, శ్రీ వెంకటేశ్వర కాలనీల అసోసియేషన్ సభ్యులతో సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ భేటీ అయ్యారు. ఈ సందర్బంగా వారి, వారి సమస్యలకు పరిష్కారం చెబుతూ, వాతావరణ కాలుష్యం తగ్గించాలని, అందుకోసం ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని, కాలనీలలో రోడ్లకు ఇరువైపులా ఆయుర్వేద మొక్కలు నాటాలని, తడి, పొడి చెత్తను ఆటోలోనే తరలించాలని, పరిసరాల శుభ్రత పాటించాలని కాలనీల అసోసియేషన్ సభ్యులను కోరారు.

ఎల్బీనగర్, జనవరి 07 (భారత శక్తి ):

# పెడదారిలో యువత

- విచ్చలవిడి తనానికి అలవాటు పడుతున్న వైనం
- కళ్లెం వెయ్యవలసింది తల్లిదండ్రులే.!
- క్షణాకవేశంలో యువత బలవన్మరణాలు
- తల్లిదండ్రులకు గర్భశోకమే.!
- టినేజీలో యువత తస్మాత్ జాగ్రత్త.!



మణుగూరు, జనవరి 07 (భారతశక్తి): ప్రస్తుత సమాజంలో పిల్లలు చెడు మార్గంలో వెళ్లడానికి ఎవరు కారణం. తల్లిదండ్రులా, సమాజమా, సంస్కారవంతమైన జీవితము లేకపోవడమా.? అని నిపుణులు వీటిని పరిశీలిస్తే కొంత వరకు తల్లిదండ్రులే కారణం అంటున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి వారి చదువులకు డబ్బులు ఖర్చుపెట్టి చదివిస్తున్నారు. ప్రాథమిక స్థాయి బాగుంటుంది. ఆరవ తరగతి నుండి వారిని పట్టుకోవడం కష్టమైపోతుంది. మొట్టమొదటగా చూసుకుంటే సెల్ ఫోన్ నుండి వారిజీవితం ప్రారంభమవుతుంది. తల్లిదండ్రులే ప్రాజెక్టు వర్క్ అని పిల్లలకు సెల్ ఇవ్వడం మొదలు పెడుతున్నారు. పదవ తరగతి వరకు విద్యార్థులు ఎలా చదువుతున్నారు. క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులు గమనించరు. పదవ తరగతి పాస్ అవ్వగానే విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్మీడియట్ లో జాయిన్ అవుతారు. అక్కడ నుండే టీనేజ్ స్టార్ట్అవుతుంది.13 నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు టీనేజ్ లో ఉంటారు.

*** ప్రధాన పాత్ర టీనేజిలోనే**

ఒక మనిషి చెడుపోవాలన్నా బాగుపడాలన్నా టీనేజ్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. చాలామంది అమ్మాయిలకు వారి తల్లిదండ్రులు ఇచ్చే రోజువారి మెయింటెనెన్స్ ఖర్చుచాలక పోవడంతో బాయ్స్ ఫ్రెండ్ ని ఎంచుకుంటారు. వారి లగ్జరీస్ కి తగ్గట్లు అలవాటు పడతారు. ఎంతటి ధనవంతుడైన తమ పిల్లలు బాగా చదవాలని పెద్ద ఉద్యోగాలు చేయాలని కోరుకుంటారు. అయితే అమ్మాయిలు మాత్రం ప్రేమ అనే రెండు అక్షరాలతో వారిజీవితాన్నే వ్యర్థం చేసుకుంటున్నారు.

*** ఆకర్షణ, ప్రేమ, మోజో తెలియక**

**సతమతం**

యుక్త వయస్సులో ఉండే ప్రతి ఒక్క అమ్మాయికి అబ్బాయిల పట్ల ఆకర్షణ అలాగే అబ్బాయిలకు అమ్మాయిల పట్ల ఆకర్షణ ఉండటం అనేది సర్వసాధారణమే. అది ప్రేమో లేదా ఆకర్షణ, మోజో అనే విషయాలను తేల్చుకోలేక చాలా సతమతం ఆవుతున్నారు. ఆ విషయాన్ని ఇంట్లో తల్లిదండ్రులకు చెబితే వారు ఏమైనా అంటారేమో.. అని అలాంటి విషయాలను తమలోనే దాచుకుంటూ ఉంటారు. అయితే ఇంకా కొంతమంది మాత్రం ఇలాంటి విషయాలను తమ స్నేహితుల వద్ద షేర్ చేసుకుంటున్నారు. కానీ ఇంకొందరు ఇలాంటి విషయాలను కనీసం స్నేహితుల వద్ద పంచుకోకుండా పరువు కోసం రహస్యంగా ఉంచుకోవాలనుకుంటారు. అలా ప్రేమలో పడి, ఆకర్షణకు గురై మనస్పర్థలతో తమ బంగరు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

*** క్షణకావేశంలో బలవన్మరణం***

ఇటీవల అశ్వాపురం మండల కేంద్రంలోని అమ్మాయి, అదే గ్రామానికి చెందిన అబ్బాయి ప్రేమించుకున్నారు. అమ్మాయిని అన్ని రకాలుగా వాడుకొని వదిలించుకునే ప్రయత్నం అబ్బాయి చేశాడు. కానీ అమ్మాయి తన సహనాన్ని కోల్పోయి బలవన్మరణం చేసుకుంది. ఇంతకాలం పెంచి మనలాగా కష్టపడ కూడదని తహతుకు మించి గొప్ప గొప్ప చదువులు చదివించారు. కొలువులు సాధించేందుకు కోచింగ్ తీసుకోవాలని నగరాలకు తరలివెళ్ళి హాస్టల్ లో ఉంటున్నారు. దగ్గరలో అడిగే వారు లేకపోవడంతో ఫ్రీ బర్డ్స్ లాగా వ్యవహార శైలీ ఉంటుంది. విచ్చలవిడి తనానికి యువత అలవాటు పడి ప్రేమ, ఆకర్షణ, మోజులో ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడి క్షణకాలంలో




ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గంపెడు ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు గర్భ శోకం మాత్రమే మిగిల్చి పోతున్నారు. దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మిగిలి పోతున్నారు. తన అమ్మాయిని కంటికి రెప్పలా చూసుకుని ఏది అడిగితే అది ఇవ్వడమే మా తప్ప అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటే ప్రతిమండలంలో ఇలాంటివి కనిపిస్తూనే ఉంటాయి. కొన్ని బయటపడతాయి మరికొన్ని బయటపడవు. కొంతమంది పరువుగా బతుకుతారు.

*** తల్లిదండ్రులే కారణం**

దీనికంతటికీ కారణం తల్లిదండ్రులే. మొట్టమొదటి నుండి స్కూలుకి వెళుతున్నప్పుడు రోజు వారిని ఏమి చదువుతున్నావు. నేను ఇచ్చే డబ్బులతో ఏమి కొంటున్నావు అని అడుగుతుండాలి. వారిపై పరివేక్షణ కూడా ఉండాలి. ముందు తండ్రి ఈ అలవాటు లేకుండా సంస్కారవంతంగా జీవిస్తుంటే అవే వారి పిల్లలకు అలవాటు పడతాయి. చిన్నప్పుడు నుండే పిల్లలకు రామాయణం, మహాభారతాలు భగవద్గీత గురించి చెబుతుండాలి. వారిలో ప్రాథమిక స్థాయి నుండే ఆధ్యాత్మిక అలవాటు చేస్తున్నట్లయితే ఏది మంచో ఏది చెడ్డదో వారికి తెలుస్తుంది. గత నాలుగు దశాబ్దాలు క్రితం చూసుకున్నట్లయితే విద్యార్థులు తల్లిదండ్రుల చాటున ఉండేవారు. అది అప్పటి పరిస్థితి. నేటి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. విద్యార్థులు బస్సులో వెళుతుంటే వాళ్ల హావభావాలు విపరీతంగా ఉంటాయి. ఒక బస్సుల్లోనే కాదు రోడ్లమీద కూడా వారి వికృత చేష్టలు చూసేవారికి ఈసడింపుగా ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త.



# మృత్యుపాశం.. నిధుల గ్రాసం!



- ○ జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగంలో 'గోల్‌మాల్'.. విదేశాల్లో రక్షణ - ఇక్కడ భక్షణా?
- ○ నెదర్లాండ్స్‌లో 'సున్నా' వీధి కుక్కలు.. భాగ్యనగరంలో ఏటా రూ. 22 కోట్ల బడ్జెట్ ఉన్నా వీధులన్నీ రక్తం మడుగులే!




**(పరిశోధనాత్మక పాత్రికేయులు మీ.వి. జి.. ఎం. వేణుగోపాల్)**

హైదరాబాద్, జనవరి 07 (భారత శక్తి ): భారత శక్తి , జనవరి 7 హైదరాబాద్: నగరం 'విశ్వనగరం'గా మారుతుంటే, ఇక్కడి వీధులు మాత్రం 'మృత్యు కూపాలు'గా మారుతున్నాయి. అభంశుభం తెలియని పసిప్రాణాలు వీధి కుక్కల దాడిలో బలైపోతుంటే, వెటర్నరీ విభాగం మాత్రం ఆ శవాల మీద పేలాలు ఏరుకుంటోంది. ఒకవైపు నిధుల దుర్వినియోగం, మరోవైపు బాధ్యతారాహిత్యం వెరసి హైదరాబాద్‌ను కుక్కల భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాయి. ప్రపంచ దేశాలు వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తుంటే, మన దగ్గర మాత్రం అది కేవలం నిధులు దండుకునే 'వ్యాపారం'గా మారింది.

*** అవినీతి నెట్‌వర్క్: కాగితాల్లో ఆపరేషన్లు.. గాల్లో వ్యాక్సిన్లు!**

జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం ఏటా రూ. 22 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు చూపిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. నకిలీ ట్యాగింగ్: ఒక్కో కుక్క ఆపరేషన్‌కు రూ. 1,500 2,000 వరకు బిల్లులు డ్రా చేస్తున్నారు. కానీ చాలా కుక్కలకు ఆపరేషన్ చేయకుండానే చెవికి గుర్తు వేసి వదిలేస్తున్నారు. రిసైకిల్డ్ ఫోటోలు: ఒకే కుక్కకు వేర్వేరు కోణాల్లో ఫోటోలు తీసి, వాటిని వేర్వేరు సర్జరీలుగా చూపిస్తూ ఏజెన్సీలు సిండికేట్‌గా మారి ప్రజాధనాన్ని దోచుకుంటున్నాయి.

*** ప్రపంచం ఎక్కడ ఉంది? మనం ఎక్కడ ఉన్నాం?**

మన దగ్గర కుక్కలను పట్టుకుని, స్టెరిలైజేషన్ చేసి మళ్లీ అదే వీధిలో వదిలేస్తారు (ABC విధానం). కానీ ఇది పూర్తిస్థాయిలో విజయవంతం కావడం లేదు. ఇతర దేశాలు అనుసరిస్తున్న అద్భుతమైన నమూనాలను పరిశీలిస్తే మన వైఫల్యం అర్థమవుతుంది.

**1. నెదర్లాండ్స్ నమూనా (CNVR):**

వీధి కుక్కలు లేని ప్రపంచంలోని మొదటి దేశంగా నెదర్లాండ్స్ రికార్డు సృష్టించింది. వీరు అమలు చేసిన విధానం:

- * కఠినమైన పన్నులు: షాపుల నుండి కుక్కలను కొంటే భారీ పన్నులు వసూలు చేస్తారు. అదే వీధి కుక్కలను దత్తత తీసుకుంటే పన్ను మినహాయింపు ఇస్తారు.

**నిర్బంధ వ్యాక్సినేషన్:**

ప్రతి కుక్కకు ప్రభుత్వం ఉచితంగా, నిర్బంధంగా వ్యాక్సిన్లు వేసి మైక్రోచిపింగ్ చేస్తుంది.

**2.జర్మనీ: 'నో-కిల్' షెల్టర్లు**

జర్మనీలో కుక్కలను వీధుల్లో వదలడం నేరం. ఒకవేళ ఎవరైనా వదిలేస్తే వారికి భారీ జరిమానాలు విధిస్తారు. ప్రభుత్వం నిర్వహించే షెల్టర్లు అత్యాధునిక సౌకర్యాలతో ఉంటాయి. అక్కడ దత్తత ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉంటుంది.

**3. సింగపూర్: వన్ సర్వీస్ పోర్టల్**

వీధి కుక్కల సమాచారం కోసం ప్రత్యేక యాప్ ఉంటుంది. ఏదైనా కుక్క దూకుడుగా ప్రవర్తిస్తే నిమిషాల్లో అధికారులు స్పందిస్తారు.

**పరిష్కార మార్గాలు: నిపుణుల సూచనలు**

మన నగరంలో కుక్కల బెడద తగ్గాలంటే కేవలం ఏబీసీ (ABC) సరిపోదు, వ్యవస్థలో మార్పు రావాలి:

- * డిజిటల్ ట్రాకింగ్: ప్రతి కుక్కకు జియో ట్యాగింగ్ లేదా మైక్రోచిప్ అమర్చాలి. ఏ ఏజెన్సీ ఏ కుక్కకు సర్జరీ చేసిందో ఆన్‌లైన్‌లో ఫోటోలతో సహా ప్రజలకు అందుబాటులో ఉండాలి.
- * దత్తత ప్రోత్సాహం: వీధి కుక్కలను పెంచుకునే వారికి ఆస్తి పన్నులో రాయితీలు ఇవ్వాలి.
- * సమాజ భాగస్వామ్యం: కాలనీ అసోసియేషన్లను (RWA) బాధ్యులను చేస్తూ, కుక్కల గణనను పక్కాగా నిర్వహించాలి.
- * మెరుగైన షెల్టర్లు: నిధులు కేవలం కాగితాలకే కాకుండా, షెల్టర్లలో మౌలిక సదుపాయాల కోసం వాడాలి.

**ఏ.సీ.బీ విచారణ జరగాల్సిందే:**

డబ్బుకు కక్కుర్తి పడి కుక్కల ప్రాణాలతో, తద్వారా పౌరుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వెటర్నరీ అధికారులపై ఏసీబీ (ACB) విచారణ జరగాల్సిందే. ప్రభుత్వ నిధులు అక్రమార్కుల జేబుల్లోకి కాకుండా, జీవాల సంరక్షణకు మరియు ప్రజా రక్షణకు ఖర్చు అయినప్పుడే ఇలాంటి దాడులకు అడ్డుకట్ట పడుతుంది.








## దోపిడీ దొంగలను అరెస్ట్ చేసిన
# సరూర్ నగర్ పోలీసులు

ఎల్బీనగర్, జనవరి 07 (భారత శక్తి): సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కర్మన్ ఘాట్ లో సుగుణ అనే వృద్ధ మహిళపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసి సుమారు పది తులాల బంగారం దొంగతనం చేసి పారిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఫిర్యాదు అందుకున్న సరూర్నగర్ పోలీసులు నేటి ఉదయం యూసుఫ్ గూడ డివిజన్ కార్మిక నగర్ పరిధిలో దోపిడీ చేసి పారిపోయిన మంగలి సుమిత్ర, మంగలి సుశీల,గరిగేంటిపల్లి శివ కృష్ణ అనే ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకున్నారు.వారు దొంగలించిన వస్తువులు, 4 బంగారు గాజులు, మంగళసూత్రం, రెండు ఉంగరాలు, జత చెవి కమ్మలు,ఒక బ్రేస్లెట్, మొబైల్ ఫోన్,ఒక బ్యాగ్ అందులోని మూడు పట్టుచీరలు దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ వాహనం, మూడు సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకొని, వారిని కోర్టు ముందు హాజరు పరిచారు. 24 గంటలలోపే దొంగలను పట్టుకున్న డిఎస్ఐ శ్రవణ్ కుమార్, క్రైం సిబ్బంది అక్తర్ అలీ, హనుమంత్, శివ కృష్ణ, శ్యామ్ సుందర్ బాబు, మోతిరాం, రమేష్, అనంత రాజ్, రమేష్ నాయక్, జ్యోతి లను సీఐ సైదిరెడ్డి అభినందించారు.

# గ్రేటర్ క్లీన్-అప్: పారిశుధ్ధ్యంపై ఫోకస్ పెంచండి!

- ○ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి: జోనల్ కమిషనర్లకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశం.
- ○ 9 రోజుల్లో 2,675 టన్నుల అదనపు వ్యర్థాల తరలింపు..



హైదరాబాద్, జనవరి 7 (భారతశక్తి): గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని' మరింత వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన 'వెబ్ ఎక్స్' వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పారిశుధ్య పనులపై సమీక్ష నిర్వహించారు.

క్షేత్రస్థాయి పర్యవేక్షణే కీలకం

పారిశుధ్యం మెరుగుపడాలంటే అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని కమిషనర్ స్పష్టం చేశారు. జోనల్ కమిషనర్లు తమ పరిధిలోని ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు చేస్తూ, సిబ్బందికి దిశానిర్దేశం చేయాలన్నారు. కేవలం పనులు చేయడమే కాకుండా, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించి, వారి భాగస్వామ్యంతో నగరాన్ని సుందరంగా మార్చాలని పిలుపునిచ్చారు.

**సత్ఫలితాలనిస్తున్న ప్రత్యేక డ్రైవ్:**

నగరంలోని 300 వార్డుల్లో ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై ఫోకస్ చేస్తూ నిర్వహిస్తున్న ఈ డ్రైవ్ మంచి ఫలితాలను ఇస్తోంది.

- * వ్యర్థాల తరలింపు: గత 9 రోజుల్లో సాధారణ చెత్తకు అదనంగా 2005 మెట్రిక్ టన్నుల సాధారణ వ్యర్థాలను, 670 మెట్రిక్ టన్నుల నిర్మాణ వ్యర్థాలను (C&D Waste) అధికారులు తరలించారు.
- * గ్రీన్ వేస్ట్ క్లీనింగ్: తొమ్మిదో రోజైన బుధవారం నగరవ్యాప్తంగా పేరుకుపోయిన 'గ్రీన్ వేస్ట్' (చెట్ల వ్యర్థాలు) తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించారు.

**సమగ్రంగా ప్రక్షాళన:**

తొలిరోజు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల క్లీనింగ్‌తో ప్రారంభమైన ఈ కార్యక్రమం, గడిచిన తొమ్మిది రోజుల్లో విభిన్న విభాగాలను కవర్ చేసింది:

- * ఫ్లై ఓవర్లు, డివైడర్లు, సెంట్రల్ మీడియన్ల శుభ్రత.
- * చెరువులు, నాలాలు, పార్కుల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు.
- * విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్త (GVP Garbage Vulnerable Points) క్లియరెన్స్.

మొత్తం 1882 పాయింట్లలో ఈ ప్రత్యేక పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రజల సౌకర్యార్థం ఈ డ్రైవ్‌ను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా కొనసాగించాలని కమిషనర్ ఉన్నతాధికారులను ఆదేశించారు.

# కదం తొక్కిన నిరుద్యోగులు...

*** రోడ్డుపై బైఠాయింపు**



ఎల్బీనగర్, జనవరి 07 (భారత శక్తి): జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం సాయంత్రం దిల్ సుఖ్ నగర్ లో రోడ్డెక్కారు. వందలాదిగా తరలివచ్చిన నిరుద్యోగులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని పార్టీ మేనిఫెస్టోలో చేర్చి హామీలు ఇచ్చిందన్నారు. నేటికీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకపోవడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పూర్తిగా నిరుద్యోగులను మోసం చేస్తూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. 70 వేల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు అగ్గిరవ్వలా రాజుకుంటారని హెచ్చరించారు. యావత్ నిరుద్యోగ లోకం బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతుందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వాలని, జీవో 46 రద్దు చేసి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. లేకపోతే సంక్రాంతి తర్వాత నిరుద్యోగుల పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వంపై కొనసాగుతుందని హెచ్చరించారు. నిరుద్యోగులు లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వమే లేదని పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోతే రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఓయూ జేఏసీ నిరుద్యోగ నాయకులు శ్రీలేఖ, మోహన్, మోతిలాల్ నాయక్, ఇంద్రానాయక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసనలో వెయ్యిమంది నిరుద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాల్గొన్నారు.



తుల్జా భవానీ మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, యువకిశోరం పట్లోళ్ల కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.

ఎల్బీనగర్, జనవరి 07 (భారత శక్తి ):

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.